18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 07 ఏప్రిల్ 2025 | పేజీలు 12

## ప్రశాంతి నిలయంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్యసాయి బాబా మహాసమాధి ఎదుట సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన దాదాపు 6000 మంది భక్తులు శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రశాంత్ నిలయంలో శ్రీ సీతారామ కళ్యాణం ప్రారంభం కాగా పదిన్నర గంటలకు ముగిసింది. సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ దంపతుల తో పాటు పలువురు సభ్యులు కళ్యాణోత్స వానికి అవసరమైన పట్టు వస్త్రాలు

మిగతా 2లో

## మార్మోగిన శ్రీరామ నామం...

**శ్రీరామనవమి ఉత్సవ కమిటీ కన్వీనర్ ధూపకుంట్ల శబరి వరప్రసాద్, భవాని రవికుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. వందలాదిగా తరలివచ్చిన హైందవ సోదరులు... ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్, మంత్రి సత్య కుమార్ యాదవ్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ ఉత్సవ కమిటీ కన్వీనర్ దూపకుంట్ల శబరి వరప్రసాద్, కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అనంతపురం న్యూ టౌన్ జూనియర్ కాలేజ్ నుండి భారీ బైక్ ర్యాలీ ఘనంగా ప్రారంభమైంది. వందలాదిమంది హైందవ సోదరులు తరలిరాగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

మిగతా 4లో



## కమనీయం... సీతారాముల కళ్యాణ మహోత్సవం

### - వందలాదిగా తరలివచ్చిన భక్తజనం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి నూతన రథోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్రమాస శుద్ధ నవమి ఆదివారం అభిజిత్ లగ్నం 11.45 ని.ల కు సీతారాముల కళ్యాణం కమనీయం, నయన మనోహరం, నేత్రానందంగా పురోహితులు అనిల్ స్వామి వేద మంత్రోక్షరణల నడుమ అశేష భక్తజన వాహిని మధ్య అత్యంత వైభవంగా జరిపించారు. వధువు సీతమ్మ తరుపున వివిఎస్ హనుమంతు రాయుడు వారి సతీమణి భాగ్యలక్ష్మి, వరుడు శ్రీరామచంద్రుని తరపున చిత్రగుడి చిరంజీవి వారి

మిగతా 4లో

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

### - పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట దంపతులు

కదిరి టౌన్, మెజర్ న్యూస్ : శ్రీరామ నవమి వేడుకలు కదిరి పట్టణంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రధానంగా పట్టణంలోని సైదాపురం ఆంజనేయస్వామి ఆలయం, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, శివాలయం వద్దనున్న ఆంజనేయ స్వామి ఆలయం లో నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకలలో భాగంగా సైదాపురం ఆంజనేయస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల వద్ద సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున మహిళా భక్తులు చేరుకొని స్వామివారి కల్యాణం కనులారా వీక్షించి పునీతులయ్యారు. ఈ సందర్భంగా ని ఆలయాల వద్ద ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు పానకమును భక్తులకు పంపిణీ చేశారు. రాత్రి సీతారాముల చిత్రపటాలను పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అలాగే పట్టణంలోని శ్రీమతి ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సైతం నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కోదండ రామస్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు ఆస్థాన పూజలు నివేదనలు ఆలయ అర్చకులు సమర్పించారు.

**సీతారామ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులు**

శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కందికుం ట వెంకట ప్రసాద్, కందికుంట యశోదాదేవి హిందూపురం క్రాస్ లో ఉన్న రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతా రాముల పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదలను ఆలయ అర్చకులు అందజేశారు.



## గ్రామాల అభివృద్ధే ధ్యేయం

### - చేనేతల కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్
### - బీజేపీ ఆవిర్భావ దినోత్సవం -మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ హయాంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం సందర్భంగా ధర్మవరం పట్టణం ఒకటవ వార్డు(గుడ్సేట్ కొట్టాల) నందు బిజెపి జెండా ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ, ముందుగా ధర్మవరం నియోజకవర్గం ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో ప్రజలకు అనుగుణంగా వంద పడకల ఆస్పత్రిని 150 ఆసుపత్రి పడకల చేయడం గాని, లేదా ఐదు పడకల గా ఉన్న డయాలసిస్ సెంటర్ ని పది పడకల డయాలసి సెంటర్ చెయ్యడం గాని, లేదా ఒకే రోజు 5000 మందికి జాబ్ మేళా నిర్వహించి దాదాపు 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్ డి ఏ కూటమిదేనన్నారు. ముఖ్యంగా అభివృద్ధి పైన దృష్టి పెట్టామని గ్రామాల్లో రహదారులు నిర్మాణం చేయడం గాని,లేదా గతంలో ఆగిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు పైన అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక సదుపాయాలు కల్పన అదేవిధంగా గ్రామీణ హామీ పథకం కింద ఉపాధి కల్పించడమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. తొందర్లోనే పనులు మెగా క్లస్టర్



ప్రారంభిస్తామని అంతేకాకుండా యువత కోసం హాకీ స్టేడియం కోసం మంజూరు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, ఎంపీపీ ఆదినారాయణ, రవికుమార్, అనిల్, నాగేంద్ర, రమేష్ ,బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ నాయకులు



అమరా పురం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆరోనపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పుట్టమ్మ కరియప్ప కుమార్తె లక్ష్మి వివాహ వేడుకలు తమ స్వగ్రామం లోని స్వగృహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈ రలక్కప్ప, వైయస్సార్సీపి నాయకులు హాజరయ్యారు. తొలుతగా నాయకులకు కరియప్ప కుటుంబం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్, స్థానిక సర్పంచ్ నరసింహమూర్తి, నారాయణప్ప, పాండప్ప, సిద్దేశ్ నాయకులు పాల్గొన్నారు.

## రాయల్ మధు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం...
### - 3000 మందికి భోజన వసతి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లబోలు రాయల్ మధు ఆధ్వర్యంలో 40వ డివిజన్ ఆజాద్ నగర్ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం ఆజాద్ నగర్ లో పండుగ వాతావరణం సంతరించుకుంది. నలబోలు రాయల్ మధు దంపతులు వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువు నిర్వహించారు. అనంతరం భక్తులకు పానకం వడపప్పు పంపిణీ చేశారు. 3000 మందికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బిసి జోగి రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం బెంగళూరు రోడ్లో ఉన్న అనంతేశ్వర స్వామి దేవాలయంలో వసంత నవరాత్రులలో భాగంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆదివారం శ్రీరాముని కళ్యాణం ఘనంగా జరిగింది. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి సామూహికంగా కుంకుమార్చన చేసి పారాయణం పఠించారు. అనంతరం భక్తులకు పానకం వడపప్పు ప్రసాద వితరణ గావించారు. మహా మంగళహారతి అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## శోభాయమానంగా శ్రీరాముని నగరోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పండుగలో భాగంగా శ్రీ రామాలయం రెవెన్యూ కాలనీ లో ఆదివారం ఉదయము సీతారామ కళ్యాణము అద్భుతంగా నిర్వహించారు. సాయంత్రము నగర లోనీ పురవీధులందు శ్రీరామ సహితుకంగా ఊరేగింపు భాగంగా జైశ్రీరామ్ జై శ్రీరామ అంటూ నినాదాలతో పుర వీధుల గుండా ఈ ఊరేగింపు జరిగింది. ఇందులో కమిటీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి కృష్ణమూర్తి, సభ్యులు సోమ సుందరం , బాల రంగయ్య,మహిళా బృందం రాజేశ్వరి , రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతి నిలయంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు..

మొదటి పేజీ తరువాయి

పూజా సామాగ్రి అందజేశారు. ప్రశాంతి నిలయంలో జరిగిన శ్రీ సీతారామ కళ్యాణం తిలకించడానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన భక్తులతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన శ్రీ సత్యసాయి భక్తులు, పుట్టపర్తి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా సాయి కుల్వంత్ సభ మందిరాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన శ్రీ సత్యసాయి భక్తులు శ్రీ సీతారామ కళ్యాణానికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. వేదమంత్రోచ్చారణల మధ్య పండితులు సీతారామ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.

# మోదీ నాయకత్వంలో వేగంగా దేశం అభివృద్ధి

- కార్యకర్తల త్యాగాల వల్లే ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి
- పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రధాని మోదీ నేతృత్వంలోని బిజెపి పాలనలో భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మెదక్ జిల్లా ఎంపి రఘునందన్ కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ( బిజెపి) 46వ వ్యవస్థాపక దినోత్సవం ఆదివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని 1981లో స్థాపించినప్పుడు కేవలం రెండు సీట్లతో ప్రయాణం మొదలైందని, నేడు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని కొనియాడారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల త్యాగాల వలనే ఈ స్థాయికి వచ్చిందని, పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు పాదాభివందనాలు తెలిపారు. బిజెపిలో ఎటువంటి కుటుంబ రాజకీయాలకు తావు ఉండదని, ఆర్థికంగా బలంగా లేకున్నా దేశం పట్ల ధర్మం పట్ల చిత్తశుద్ధి ఉంటే గొప్ప నాయకుడు కాగలడు అని నిరూపించిన దేశంలో ఎంతమంది బిజెపి ఎంపీలు ,మంత్రులు, ఎమ్మెల్యేలే ఇందుకు ఉదాహరణ అన్నారు. సాక్షాత్తు ఒక చాయ్ వాలాను దేశ ప్రధానిగా చేసిన ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చాక మొదటి ప్రధానమంత్రి నెహ్రూ కుటుంబం చేసిన తప్పిదాలు, సంస్కరణలతో మన దేశం ప్రపంచంతో పోటీ పడలేకపోయిందని, మోదీ ప్రధాని అయిన తర్వాత ఎన్నో సంస్కరణలు




తీసుకొచ్చి ప్రపంచంలో ఆర్థికంగా 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, నాలుగో స్థానంలోకి తీసుకొచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. ఇది దేశ ప్రజలందరికీ గర్వకారణమని, బిజెపి పై ప్రజలకు ఎంతో ప్రగాఢ విశ్వాసం, నమ్మకం ఉందని వారు కొనియాడారు.దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పై పోరాడాలని కార్యకర్తలకు వారు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి , రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, రత్నమయ్య, అల్లాడి రామచంద్రయ్య, జగన్మోహన్, దేవిరెడ్డి లక్ష్మీదేవి,కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి, విశ్వనాథ్ మండల అధ్యక్షులు రాజేష్, లక్ష్మణ్ చిరంజీవి, తరుణ్, ప్రదీప్,చంద్రమోహన్,ప్రభాకర రెడ్డి, నాగరాజు,శివ,దామోదర్, మల్లీశ్వరి ,ఆనంతకుమారి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నాగుల కట్ట ప్రతిష్ట



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఎగువపేటకు సమీపంలో ఉన్న ఏటి గంగమ్మ అమ్మవారి ఆవరణం నందు నేడు నాగుల కట్ట ప్రతిష్ట కార్యక్రమం హోమం కార్యక్రమాలు జరుగుతు న్నట్లు నాగుల మించిన అన్ని కట్టించిన దాతలు ఎగువపేట గ్రామానికి చెందిన చిలేకంపల్లి రమణమ్మ, వెంకట రమణ వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మిత్రులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు ప్రతిష్ట హోమ కార్యక్రమానికి హాజరు కావాలని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహ దాత వెంకటరమణ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కోసం నాగుల కట్ట నిర్మాణం చేపట్టామని విగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## దేశ శ్రేయస్సు కోసం పాటుపడే పార్టీ బిజెపి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: దేశ శ్రేయస్సు కోసం పాటు పడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచి పెట్టారు. దేశ రక్షణే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం అంకితమై, కోట్లాది కార్యకర్తల సంఘీ భావం తో ప్రపంచం లోని అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భం గా నేడు మండల కేంద్రంలో ఘనంగా కమలం జెండా ఎగరేసిన బీజేపీ కుటుంబ సభ్యులు నాయకులు మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్, కసెట్టి రామమోహన్, సీనియర్ నాయకులు గురివిరెడ్డి, తాజుద్దీన్, రమణ, షేక్ చాంద్ భాషా, చలపతి, , మోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో సందర్భంగా భక్తులు ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి సీతా సమేత రామచంద్రుల కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పలుచోట్ల శ్రీరామ నవమి వేడుకలు పాల్గొన్నారు. హనుమాన్ సర్కిల్లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లనూరు రోడ్డు సర్కిల్ లో వాల్మీకిల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షికి నిర్వహించే పూజల్లో ఆయన పాల్గొన్నారు. వాల్మీకి మహర్షికి పూలమాల సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించిన సమాజానికి తెలియజేసిన మహా



ఆదికవి అన్నారు.అలాగే హరిజనవాడలో నవమి వేడుకల్లో పాల్గొని సీతారాముల స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,జేసీ అభిమానుల పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి తిరు కళ్యాణోత్సవం



**గుంతకలు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారము శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 10:00 గంటలకు దేవస్థాన కార్యాలయం ముందు భాగం నందు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి " తిరు కళ్యాణోత్సవము" నిర్వహించబడింది. మరియు సాయంత్రం 5:00 గంటలకు గజ వాహనంపై శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల గ్రామోత్సవం నిర్వహించబడింది. ఈ కళ్యాణ ఉత్సవ ఉభయదారులు గా హైదరాబాద్ వాస్తవ్యులు రామచంద్రరావు వారి సతీమణి శ్రీమతి స్వర్ణలత వారి కుటుంబ సభ్యులు, గుంతకల్ ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జి, ఆలయ ఈఓ, అనువంశిక ధర్మకర్త, ఆలయ సిబ్బంది, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామస్వామికి మంగళసూత్రం, వెండి కిరీటాలు, బంగారుహారం వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి వారికి శ్రీరామనవమి సందర్భంగా 1989–90 సంవత్సరం చదువుకున్న10వ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి శ్రీ సీతారాముల వారికి మంగళ సూత్రాలు చేయించారు. అలాగేశ్రీ సీతారాముల, లక్ష్మణ, హనుమంతుల వారికి వెండి కిరీటాలు దబ్బర వెంకటస్వామి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సమర్పించడం జరిగినని. ఈ కార్యక్రమంలోని తగ్గుపర్తి గ్రామ మహిళా భజన బృందం వారు బంగారు హారం స్వామివారికి సమర్పించడం జరిగింది. రాంబాబు స్వామి పురోహితులచే చేత సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కళ్యాణం తిలకించడానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలుభక్తులు పాల్గొన్నారు. సాయంత్రం సీతారామ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, ఊరేగించారు, రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాబు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాని మండల కేంద్రమైన కుందుర్పి లో మండల అధ్యక్షుడు శివశంకర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరేనా బిజెపి నేత ఆదినారాయణ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది. పార్టీ జెండాను ఆవిష్కరించిన తర్వాత స్వీట్లు పంచి వాహనదారులకు మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి శివశంకర్, కే గంగాధర్, నాయకులు వెంకటేశ్వర్లు, భాస్కర్, రవి, మండల ప్రధాన కార్యదర్శి కిష్టప్ప, మంజుయాదవ్, మల్లికార్జున, మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, నారాయణస్వామి, శ్రీకాంత్, వన్నూరుస్వామి, కిరణ్, అంజి, ఏబీవీపీ అశోక్ మరియు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణం - ఊరంతా ఆహ్వానం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శ్రీరామ నవమినీ పురస్కరించుకొని రాములోరి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకకు గ్రామస్తులందరూ తరలివచ్చి కళ్యాణ వేడుకను తిలకించారు. అంతకుముందు గ్రామ ప్రజలందరూ దక్షిణ కాశీగా వీరన్న తిమ్మాపురం గ్రామంలోని శివాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన వివాహ వేదికకు చేరుకున్నారు. పెళ్లి కుమారుడు వైపు కొంతమంది పెళ్లి కుమార్తె వైపు మరికొందరు వేరై పెళ్లి కుమారుడు శ్రీరామచంద్రుడు పెళ్లి కుమార్తె సీతమ్మల వివాహం ఘనంగా జరిపించారు. అభిజిత్ లగ్నం నందు వేద పండితులు సీతారాముల కళ్యాణం జరిపించారు. అనంతరం వివాహానికి హాజరైన వారందరూ తోపాటు గ్రామస్తులకు వివాహ విందు కల్పించారు. ఈ కార్యక్రమానికి నక్క ఓబులేసు దంపతులు హాజరై వివాహ వేడుకను జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీరామ నవమి వేడుకలు

**మండల వ్యాప్తంగా భక్తులతో కిటకిటలాడిన శ్రీ సీతరామ దేవాలయాలు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని బెలుగుప్ప, నక్కలపల్లి, గుండ్లపల్లి, దుద్దేకుంట, బూదిగుమ్మ, రమినేపల్లి, జీడిపల్లి, ఆవులన్న గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు కనుల పండగ నిర్వహించారు. మండలంలోని నక్కలపల్లి, బెలుగుప్ప గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తుల నడుమ సీతారామ కళ్యాణోత్సవం నిర్వహించారు. బెలుగుప్పలో నిర్వహించిన కళ్యాణోత్సవానికి సీతాదేవి తరపున కొండారెడ్డి, ఉమాదేవి శ్రీరాముడు తరపున రామాంజనేయులు, కవిత దంపతులు కళ్యాణంలో పాల్గొనగా, పురోహితుడు నందకిషోర్ కళ్యాణం నిర్వహించారు. అలాగే నక్కలపల్లి గ్రామంలో సీతాదేవి తరపున రామకృష్ణారెడ్డి, లక్ష్మి , శ్రీ రాముడు తరపున సర్పంచ్ రామిరెడ్డి, నారాయణమ్మ దంపతులు పాల్గొనగా పూజా కార్యక్రమంలో ధర్మకర్త వెంకట రెడ్డి, పార్వతి పాల్గొని సీతారాముల కళ్యాణం పురోహితుడు కేశవ స్వామి అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తిలకించడానికి గ్రామ పెద్దలు, భక్తులు, గామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామంలో ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన ట్రాక్టర్లులో ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించడం జరిగింది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రి భక్త మండలి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. అలాగే శ్రీ రామనవమి పండగ సందర్భంగా నక్కలపల్లి గ్రామంలో సోమవారం ఉచితముగా బాలనాగమ్మ, సత్య హరిచంద్ర, గొప్ప పౌరాణిక నాటకం ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుపెన్నడు లేని విధంగా శ్రీరాముని శోభయాత్ర

**తరలివచ్చిన వందలాది మంది భక్తులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి సందర్భంగా కనేకల్ పట్టణంలో మునుపేన్నడు లేని విధంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మునిపెన్నడూ లేని విధంగా వందలాది మంది భక్తుల నడుమ శ్రీరాముని శోభయాత్ర ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హిందువుల ఐక్యతకు ఇదే మూలమా శ్రీరామనవమి సందర్భంగా కనేకల్ విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర ఆదివారం స్వామివారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి డ్రమ్స్ తో మేళా తాళాలతో జై శ్రీరామ్ అంటూ నినాదాలతో వేలాదమంది భక్తాదులు నడుమ పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా శ్రీరాముని శోభా యాత్ర జరిగింది. ముందుగా ఉదయాన్నే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఏడాది నూతనంగా కిలారి కవిత నరసింహులు కుమారులు ఏర్రీస్వామి విక్రమ్ నూతనంగా చేయించిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి స్వామివారిని ఊరేగించి సీతారామ కళ్యాణోత్సవం కిలారి దంపతులు నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి శ్రీ చిక్కనేశ్వర దేవాలయం మీదగా ప్రధాన వీధుల గుండా వందలాది మంది భక్తుల శోభాయాత్ర నిర్వహించారు.

# కనుల పండువగా శ్రీరామనవమి వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోట నందు పూరతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం కనులపండుగగా కొనసాగింది. శ్రీరామనవమి పర్వదినం పురష్కరించుకొని కొట రామాలయంలో అలయ అభివృద్ధి అద్యుక్షుడు రాయకండి శివప్రసాద్, టిడిపి పట్టణ అద్యుక్షుడు అలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి యంకే చౌదరి, ఆర్యవైశ్య సంఘం అద్యుక్షుడు మాకం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి జిల్లా అద్యుక్షుడు వెంకటశివుడు యాదవ్, మాజీ ఎమ్మెల్యే కొత్రికే మధుసూదన్ గుప్తా పాల్గొన్నారు. విచ్చేసిన వారికి అలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అలయం అర్చకులు వేదమంత్రాల మద్య ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదకపై సీతారాముల కళ్యాణం వైభవం చేశారు. కళ్యాణం చూసేందుకు పట్టణంతో పాటు చూట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. అంతేకాకుండా మండలంలోని జక్కల చేరువు బేతాపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో అలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చక్రపాణి, రమేష్, జీవన్ జ్యోతి, రామనాయుడు, రామకృష్ణ, లక్ష్మణ్, చికెన్ శీనా రమేష్, ప్రతాప్, గోవిందుతో పాటు బిజెపి నాయకులు, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి

# పర్వదిన వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ప్రజలు శ్రీరామనవమి పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో వేడుకగా జరుపుకున్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా అర్చకులు ఆదివారం ఉదయాన్నే శ్రీ సీతారాములు, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకుల పర్యవేక్షణలో వేద పండితులు సీతారాముల కళ్యాణ తంతు శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తరించారు. ఆమిద్యాల గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు స్వామివారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు అన్నదాన సంతర్పణ కావించారు. సాయంత్రం శ్రీరాముని చిత్రపటాన్ని ఎద్దుల బండి పై కొలువు తీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. జైశ్రీరామ్ అన్న నినాదంతో గ్రామ పురవీధుల వెంబడి శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగించారు. పట్టణంలోని ఇందిరానగర్, పదవ వార్డు, ఏడవ వార్డు, డ్రైవర్స్ కాలనీ, తలారి వీధి లోని శ్రీ రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో శ్రీరామనవమి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామోత్సవంలో భాగంగా సీతారామలక్షణ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులను ట్రాక్టర్లు, ఎద్దుల బండిల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సీతారామ కళ్యాణాన్ని తిలకించి, ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.

# వైభవంగా పట్టాభి సీతారాములోరి కళ్యాణం

## – శ్రీ రామనామంతో మారుమోగిన వైష్ణవాలయాలు




రాయదుర్గం, మేజర్ న్యూస్: విశ్వావసు నామసంవత్సరం చైత్ర శుద్ధ నవమి (శ్రీరామనవమి)ని పురస్కరించుకుని పట్టణానికి ఆనుకుని ఉన్న యల్లమ్మకొండపై వెలిసిన పట్టాభి సీతారాములోరి కళ్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి పట్టణ ప్రజలు తండోపతండాలుగా కొండపైకి చేరుకున్నారు. ఈ కళ్యాణోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం గావించి హోమాలు నిర్వహించారు. అనంతరం అభిజిత్ లగ్నమందు 11 గంటల నుండి 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం పట్టాభి సీతారామస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దబ్బడి మంజునాథ, కాంబ్లె కిరణ్ ,.ఉపాధ్యక్షులు కాంబ్లె మంజునాథ, సహాయ కార్యదర్శి అజ్జె సతీష్, కోశాధికారి పూజారి లక్ష్మణ్ణ, కార్యవర్గ సభ్యులు పొరాళు శివకుమార్, గుద్దేటి లోకేష్, కె.తిప్పేస్వామి, రావుత్ రాజశేఖర్, దండు శివకుమార్, తట్టే రామకృష్ణ, దబ్బడి మధు, దబ్బడి గౌరీ శంకర్ లు తెలిపారు. అలాగే పట్టణంలోని లక్ష్మీబజార్లో వున్న లక్ష్మీనారాయణస్వామి ఆలయం, బళ్లారి రోడ్డులో ఉన్న కోదండరామస్వామి దేవాలయం, ఊరివాకిలి వద్ద ఉన్న నగరేశ్వర స్వామి దేవాలయం, బొడ్రాయి వద్ద నున్న ఆంజనేయ స్వామి దేవాలయం, మొలకాల్మూరు రోడ్డు చెక్ పోస్టు వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం, శాంతి నగర్ లో ఉన్న బైలాంజనేయ స్వామి దేవాలయాలో శ్రీ రామనవమి వేడుకల్లో భాగంగా సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు కనుల పండువగా జరిగాయి. అలాగే ఐదు మండలాల్లోని వివిధ గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా రథోత్సవాలు నిర్వహించారు.

## ఆ వైన్ షాపులో ఉదయం ఆరుగంటలకే బ్లాకులో మద్యం

### – మత్తులో తేలుతున్న మందు బాబులు



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని కోడిగేనహళ్ళి పంచాయితీ పెద్దిరెడ్డిపల్లి గ్రామం మధుగిరి ప్రధాన రహదారిలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులు, చేనేత కార్మికులు కొందరు వ్యక్తులను ఆసరాగా చేసుకుని వైన్ షాపు యజమానులు కొందరు ఉదయం 6 గంటల నుంచే దొడ్డిదారిన వ్యాపారం నిర్వహిస్తున్నారు తెల్లవారక ముందు నుంచే వైన్ షాపు దగ్గర నడిరోడ్డుపైనే విచ్చలవిడిగా బ్లాక్లో మద్యం లభిస్తున్నాయి జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ తమకు ఏమీ సంబంధం లేదు అన్నట్లు ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఒక్కో క్వార్టర్ పై రూ.10నుంచి 20 అదనంగా వసూలు చేస్తున్నట్లు మందుబాబులు పేర్కొంటున్నారు. మద్యం అందిస్తూ మద్యం ప్రియులను వ్యాపారులు దోచుకుంటున్నట్లు తెలుస్తోంది. నిబంధనలను కాదని వ్యాపారం నిర్వహించడం అందునా ఆరోగ్యానికి హానికర మంటూనే యథేచ్ఛగా బిజినెస్ చేయడం ఎంతవరకు సబబో అధికారులే సెలవివ్వాలి .దీనిలో ఎక్సైజ్ అధికారులకు మామూళ్ల ఉన్నయ ? అని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

## జల్లిపల్లి టోల్ గేట్ వద్ద “ఫేస్ వాష్ అండ్ గో “ కార్యక్రమం



కూడేరు మేజర్ న్యూస్: : కూడేరు మండలం జల్లిపల్లి టోల్గేట్ వద్ద ఆదివారం ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం కూడేరు సిఐ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ.. జాతీయ రహదారులపై “ఫేస్ వాష్ అండ్ గో “ కార్యక్రమం నిర్వహించాలని ఈనేపథ్యంలో కూడేరు మండలం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు “ఫేస్ వాష్ అండ్ గో “ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.టోల్ గేట్ మీదుగా అనంతపురం- ఉరవకొండల వైపు జాతీయ రహదారిపై వెళ్తున్న కార్లు, లారీలు, బస్సులు, వ్యాన్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపించారు. నిద్ర మత్తు నుండీ తేరుకునేలా ఫేస్ వాష్ తో పాటు కొంచెం టీ కూడా తాగమని పోలీసులు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యతగా గుర్తించి రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ సరక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.

## ఏపీఎల్ జూనియర్ ప్రీమియర్ లీగ్ విజేత అగళి జట్టు



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన అండర్ 19 క్రికెట్ ఏపీఎల్ జూనియర్ ప్రీమియర్ లీగ్ లో అగళి బి టీం జట్టు విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ లో అగళి ఏ, అగళి బి, రామాపురం,ఇరిగేపల్లి,మధుడి రాగే లింగనపల్లి జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ లో ఫస్ట్ బ్యాటింగ్ లో అగళి బీ జట్టు 6 ఓవర్లకు గాను 43 పరుగులు చేయగా, సెకండ్ ఇన్నింగ్స్ లో అగళి ఏ టీం జట్టు ను 39 ఓవర్లకే ఆల్ అవుట్ చేశారు. దీంతో అగళి బి టీం జట్టు విన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా గెలుపొందిన అగళి బి జట్టుకు గ్రీన్ భారత్ మడకశిర తాలూకా అధ్యక్షుడు కోడిపల్లి కామరాజు, హార్డ్వేర్ షాపు హరీష,గోవిందరాజులు గెలుపొందిన విన్నర్ జట్టుకు రూ. 4000 రన్నర్ జట్టుకు, రూ. 2000,ఆర్ జి పల్లి జట్టుకు 3 వ బహుమానం కింద రూ.1000 రూపాయలను నగదు బహుమానం అందజేశారు. క్రికెట్ క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాన్ని వెంకటేష్, శివానంద వెల్డింగ్ మూర్తి శివ తదితరులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆర్గనైజేషన్ భాషా,హృదయ్, నంద,మంజునాథ్ లు అభినందించారు.

# అనంత అంతా రామమయం

## నేత్రపర్వంగా రాములోరి కళ్యాణం – హైందవ ఐకమత్యం చాటిన బైక్ ర్యాలీ




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అంతట రామస్మరణతో పునీతమయింది. శ్రీరామ నవమి ని పురస్కరించుకొని వాడవాడలా సీతారాముల కళ్యాణం మహోత్సవాలు రమనీయంగా సాగాయి. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కాషాయ వస్త్రధారణలో ప్రతి ఒక్కరూ శ్రీరాముని జెండాను, కాసాయి టోపీ లతో రుమాళ్లతో బైకుల పైన జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ హిందూ ఐక్యతను చాటుతూ ఉదయం 10 గంటల నుండి రోడ్డు అంత కాషాయమయం అయింది. ట్రాక్టర్లో ధర్మవరం ఎమ్మెల్యే సత్య ప్రసాద్ యాదవ్ ఊరేగుతూ యువతను ప్రతి ఒక్కరిని ఉత్సాహ పరుస్తూ ర్యాలీ ముందుకు సాగింది. అనంతకే తలమానికంగా ఉన్న ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. వేద పండితులు నరసింహ శాస్త్రి హిందూ సంప్రదాయంలో ఉన్న కళ్యాణ తంతును నిర్వహిస్తూ వేదమంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాలతో మాంగల్య ధారణ చేశారు. గత పది రోజుల నుండి భక్తులు ఒలిచిన గోటి తలంబ్రాలతో, అయోధ్య, ఒంటిమిట్ట ల నుండి తెప్పించిన వాటితో నేత్ర మనోహరంగా తలంబ్రాలు నిర్వహించారు. సాయంత్రం సీతారాములు సర్వాంగ సుందరంగా అలంకరించుకొని భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస్ నగర్ లోని శ్రీ రామాలయంలో ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము దంపతులు సీతారాముల కళ్యాణం ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అతి పురాతనమైన పాత ఊర్లోని సున్నపుగేరి నందు ఉన్న రామాలయంలో విశేష పూజలు నిర్వహించారు. ప్రతి మందిరములోనూ స్వామివారికి ప్రత్యేక అలంకరణ కళ్యాణోత్సవాలను నిర్వహించారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, రామ భక్తులు ప్రధాన కూడలిలో పానకాలు, మజ్జిగ, వడపప్పు లను పంపిణీ చేశారు. సాయంత్రం యువతను ఆకర్షించే ఉట్ల పరుష కేరింతలు, తప్పట్లతో ఆనందోత్సవాల మధ్య సాగింది.

## కమనీయం... సీతారాముల కళ్యాణ మహోత్సవం

మొదటి పేజీ తరువాయి

సతీమణి సంధ్య పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వేద పండితులు వివాహ మహోత్సవాన్ని నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు కె. ఎల్ కాంతారావు స్వామి స్వామి మూల విరాట్ కు విశేష పూజలు జరిపారు. ప్రాతః కాల పూజ, సీతారామ లక్ష్మణ సమేత అభయాం జనేయ స్వామి హోమం శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ఆలయము నుంచి వధూవరులు సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ సమేత ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి కళ్యాణ వేదికపై కొలువు దీర్చారు. పండితులు వేద మంత్రాల నడుమ కళ్యాణ మహోత్సవం ప్రారంభించారు. పెళ్లి పురోహితులు అనిల్ స్వామి, కెఎల్ కాంతారావు స్వామి దివ్య మంగళ సూత్రాన్ని భక్తులకు చూపించి వారి ఆశీస్సులతో సీతారాముల కళ్యాణ వేడుకను కమనీయంగా జరిపించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామ పెద్దలు, మహిళలు అక్షింతలు చల్లి వధూవరులు సీత సమేత శ్రీ రామచంద్రమూర్తిని ఆశీర్వదించారు. పెళ్లి పెద్దలు వివిస్ హనుమంతు రాయుడు, భాగ్యలక్ష్మి, చిత్రగుడి చిరంజీవి, సంధ్య చేతుల మీదుగా ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపి భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మండపంలో కొలువు దీర్చారు. భక్తులకు అన్నదాన సంతర్పణ నిర్వహించారు. నేడు సాయంత్రం శ్రీ శ్రీ శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవం నిర్వహించనున్నట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు తరలిరావాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

## మార్మోగిన శ్రీరామ నామం...

మొదటి పేజీ తరువాయి



సత్య కుమార్ యాదవ్ విచ్చేశారు. అనంత పురవీధులు జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగాయి. నగరమంతా కాషాయమయం కాగా జెండాపై కపిరాజు రెపరెపలాడారు. నిర్వాహకులు, ముఖ్య అతిథుల ప్రసంగాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి విశ్వహిందూ పరిషత్ నాయకులు, శ్రీరామనవమి ఉత్సవ కమిటీ కన్వీనర్ శబరి వరప్రసాద్, భవాని రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.



## 42వ డివిజన్లో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

### – వేలాదిమందికి అన్నదానం

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతనగరంలోని 42 వ డివిజన్ లో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో అర్బన్ టిడిపి నాయకులు కోనంగి గంగా రామ్, సుందర్, బోయపాటి అశోక్, రాయల్ మురళి, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్ మాజీ ఎంపీపీ, బూత్ ఇన్చార్జులు రామాంజి , శ్రీనివాసులు, మహబూబ్ బాషా, సురేష్ అలాగే పెద్ద ఎత్తున భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బ్రహ్మ, శ్రావణ్, ఆది. యశ్వంత్, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొని వేలాది మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## డాక్టర్ నిర్మలమురళి సేవా నిరతి స్ఫూర్తిదాయకం...

### - సన్మానించిన సర్వజన ఆస్పత్రి డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ జి.హేమలత



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్పర్సన్ నిర్మలమురళి అందిస్తున్న సేవలు ఎనలేనివి. ఆమె సేవ నిరతి ఎందరికో స్ఫూర్తిదాయకమని సర్వజన ఆస్పత్రి డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ జి. హేమలత అన్నారు. సర్వజన ఆస్పత్రిలోని డిప్యూటీ ఆర్ ఎం ఓ చాంబర్ లో డాక్టర్ హేమలత నిర్మల మురళిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను కొనియాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు మీరు పడుతున్న తపన, సహాయం చేయాలన్న ఆత్రుత ఎంతో గొప్పదన్నారు. మీ సేవలు ఎప్పుడు చిరస్థాయిగా నిలుస్తాయని.. నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరంలో ఉన్నవారికి మరింతగా ఆపన్న హస్తం అందించాలని డాక్టర్ హేమలత కోరారు.

## లేపాక్షిలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలసిన కోదండరామ స్వామి దేవాలయం లో సీతారాముల కళ్యాణోత్సవం ఆదివారం మధ్యాహ్నం భక్తుల నడుమ అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహించారు. రిత్విజులు ఆనందశర్మ ఆధ్వర్యం లో హోమం నిర్వహించి, విశేషంగా పూజలు చేశారు. మా జీ సర్పంచ్ వెంకట నారాయణప్ప కుటుంబ సభ్యులు సుమారు 200 మంది కి పైగా పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు వివిధ ప్రాంతాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసారు. స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా.. వారందరికీ పసుపు కుంకుమ తో పాటు పానకం పందేరం పంపిణీ చేశారు.

## వేడి గాలులపై ప్రజల్లో అప్రమత్తత అవసరం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో తీవ్రమైన మార్పులు వస్తున్నాయని, పగటి ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతుండడంతో, వేడి గాలులు ఎక్కువ అవుతున్నాయని, వీటిపై ప్రజల్లో అప్రమత్తత అవసరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సంగమేష్ నగర్ లోని జెవివి ఆఫీస్ లో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా గేయానంద్ హాజరై మాట్లాడుతూ గత 120 సంవత్సరాలలో ఏ సంవత్సరం లేనంత ఉష్ణోగ్రత గత సంవత్సరం నమోదయిందని, ఈ సంవత్సరం కూడా కొనసాగే పరిస్థితి లేకపోలేదని అదే జరిగితే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అనంతరం"మండే ఎండల్లో పోవద్దు వడదెబ్బ బారిన పడొద్దు ప్రజలారా జాగ్రత్తలు తీసుకోండి" అనే నినాదంతో కూడిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, లక్ష్మీనారాయణ,జిల్లా నాయకులు మహమ్మద్ జిలాని, రామిరెడ్డి,ప్రసాద్ రెడ్డి, తిరుపాలు, లక్ష్మీనారాయణ, ప్రసాదు,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కాలనీలో శ్రీరామనవమి వేడుకలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని చాకలి ఐలమ్మ కాలనీలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉదయం నుంచి కాలనీలో రాముడు, సీత, లక్ష్మణ చిత్రపటానికి కాలనీవాసులు పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ ప్రజలకు పానకాలు, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి లింగమయ్య , జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ ,రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, సిపిఐ కార్యదర్శి నాగరాజు మాజీ ఉప సర్పంచ్ లలిత, నగర అధ్యక్షులు భూషణ, ఐలమ్మ కాలనీ నాయకులు నారాయణస్వామి, ఆదినారాయణ, ఓబులేష్, లక్ష్మీనారాయణ ,సంజీవులు ,శీన, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తిలో బిజెపి ఆవిర్భావ వేడుకలు..

పుట్టపర్తి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ వేడుకలు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఘనంగా జరిగాయి. ఆదివారం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు జెండాను ఎగరవేసి వేడుకలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు శ్రీరామనవమి కలిసి రావడం చాలా సంతోషంగా ఉందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు.పార్టీ సంస్థాపకతంగా బలోపేతం చేయడానికి పార్టీ కార్యకర్తలు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండమ రాజు, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ, మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ముందుకు వెళుతుందని ఆర్టికల్ 370 రద్దు పరచడం, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డ్ సవరణ, దేశ ప్రజలకు ఉచిత రేషన్, రైతులకు ఎరువులు, రాయితీతో సోలార్ ప్లేట్లు ఇంటి పైన నిర్మించుకోవడం, ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు ఉచిత ఐదు లక్షల వైద్య బీమా ఇలా చాలా



సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక శక్తిగా నిలబెట్టారన్నారు. దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో పరిపాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీలో ఉండి మనందరం నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకం అని తెలియజేశారు. అనంతరం పుట్టపర్తి, కొత్త చెరువు బుక్కపట్నం మండల కేంద్రాల మీదుగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ, గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల ఆరాధ్య దేవత" శ్రీ చౌడేశ్వరీ దేవి"

### - అశోక చక్రవర్తి కాలంలో నిర్మితమైన పురాతన ఆలయం

### - తొమ్మిదేళ్లకోసారి అమ్మవారి జాతర - నేటి నుండి మూడురోజుల పాటు జాతర ఉత్సవాలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మల్లాపురం, పల్లేపల్లి గ్రామాల మధ్య వెలిసిన "శ్రీ చౌడేశ్వరీ దేవి" రెండు గ్రామాల ఆరాధ్యదేవతగా విరాజిల్లుతోంది. ఈ ఆలయం అశోక చక్రవర్తి కాలం లో నిర్మితమైనట్లు శిలాశాసనం ద్వారా తెలుస్తోంది. అతి పురాతన దేవాలయానికి గతంలో ఇరుగ్రామాల పెద్దల ఆధ్వర్యంలో జీర్ణోద్ధార పనులను చేపట్టారు. గతంలో ఉన్న అమ్మవారి విగ్రహ స్థానంలో ఏక శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న విగ్రహాన్ని రక్తభేతాళ చెట్టు ద్వారా సేకరించిన చెక్కతో ఏర్పాటు చేసినట్లు ఆలయ పూజారి రుద్రాచారి తెలిపారు. ఇక్కడ కొలువుదీరిన అమ్మవారిని మల్లాపురం, పల్లేపల్లి గ్రామ ప్రజలు సంయుక్తంగా అత్యంత భక్తితో జాతర నిర్వహించడం అనాదిగా వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాతరకు రాయదుర్గం నియోజకవర్గం నుండే కాకుండా పరిసర పట్టణాలు, గ్రామాలతో పాటు కర్నాటకలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అశేషంగా తరలివచ్చి మొక్కులు తీర్చుకోనున్నట్లు ఆలయ పూజారి తెలిపారు.

### 9 ఏళ్లకోమారు జాతర

భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చౌడేశ్వరీ దేవి జాతర ప్రతి 9 ఏళ్లకోసారి నిర్వహించుకోవడం అనాదిగా వస్తోంది. చైత్రమాసంలో ఉగాది అనంతరం జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అని ఆయా గ్రామాల పెద్దలు పాటిల్ సదాశివారెడ్డి, కాపు ధర్మారెడ్డి, నరేష్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, జోగప్ప, గంగన్న, చిదానంద, బడిగే నాగరాజు, ఆనంద్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి లు తెలిపారు.

### నేటి నుండి మూడు రోజుల పాటు జాతర

మల్లాపురం, పల్లేపల్లి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి



జాతర మహోత్సవాలు నేటి ( సోమ వారం ) నుండి బుధవారం వరకు మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రెండు గ్రామాల భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గంగపూజకు బయలుదేరుట, రాత్రి 9 గంటల నుండి అమ్మవారికి చౌక్కభోజనం సమర్పించుట, 10 గంటలకు కుంభాలు నిర్వహించడం, అనంతరం మహామంగళ హారతి ఉంటుందని తెలిపారు. 8వ తేదీ మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, పుష్పాలంకరణ, సుప్రభాత సేవ, మహామంగళ హారతి అనంతరం అమ్మవారి జాతర జరుగుతుందని తెలిపారు. 3వ తేదీ బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం దర్శన సౌకర్యం కల్పించి మహామంగళహారతి గావించనున్నట్లు గ్రామ పెద్దలు, భక్తులు తెలిపారు.

## ఘనంగా వేమన బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గాండ్లపెంట, మేజర్ న్యూస్:మండలంలోని కటారుపల్లి లో ఆదివారం ఘనంగా ప్రజాకవి యోగివేమన బ్రహ్మోత్సవాలు కార్య నిర్వాహకులు తుంగ నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా మొదటి రోజు బ్రహ్మోత్సవాల్లో భక్తుల సందడి మొదలైంది. తెల్లవారుజామున కుంభం పోయుట కార్యక్రమం కొరకు భక్తులు మొక్కుబడిగా కుంభం కొరకు జొన్న బియ్యం ఆలయంలో అందించారు. ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు మొక్కుబడిగా అందించినటువంటి జొన్న బియ్యం, మట్టి కుండలో ఉడికించి తెల్లవారుజామున ఒక రాశిగా పోసి, శక్తి పూజ చేసిన అనంతరం భక్తాదులు ఆ జొన్న బియ్యాన్ని తీసుకొని వెళ్లి పంట పొలాల్లో చల్లుకుంటే మంచి జరుగుతుందని భక్తు ల నమ్మకం. సోమవారం పెద్ద ఎత్తున బండ్లు మెరువని కార్యక్రమం తో పాటుగా వినోదం కొరకు పెద్ద ఎత్తున ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్య నిర్వాహకులు తుంగ నంద వేమారెడ్డి తెలిపారు. అదేవిధంగా



బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో సీఐ నాగేంద్ర, ఇన్చార్జి ఎస్ఐ వలి భాష ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

### బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కదిరి ఆర్డీవో

ప్రజాకవి యోగివేమన బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ పాల్గొనగా.. ఆలయ పీఠాధిపతి తుంగ నంద వేమారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆర్డీవో యోగి వేమన సమాధి దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

# ధర్మవరంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**-పలు దేవాలయాలను సందర్శించిన మంత్రి**
**-ఆశీర్వచనాలు అందించిన అర్చకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం పట్టణంలో నిర్వహించిన పలు ఆలయాలలోని శ్రీరామ కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. మంత్రి రామ్‌నగర్‌లోని శ్రీ కోదండరామస్వామి ఆలయం, గీతానగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, దిమ్మిలి సెంటర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి, మంత్రోచ్చారాలతో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకుల వేదాశీర్వచనాలు స్వీకరించిన మంత్రి , రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సుఖసంతోషాలతో జీవించాలనే అభీష్టంతో శ్రీరాముని పాదాలవద్ద ప్రార్థనలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, శాంతి, భద్రత, అభివృద్ధి సాధ్యపడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రామాయణంలోని 24 వేల శ్లోకాలు ఆదర్శవంతమైన జీవన విధానం, ధర్మ పాలన గురించి బోధిస్తాయి. మంచి బాలుడు, కుమారుడు, విద్యావంతుడు, గుణవంతుడు, రాజనేత అంటే గుర్తొచ్చేది శ్రీరాముడే, అన్నారు. మనం కూడా రాముని ఆదర్శాలను అనుసరిస్తూ ధర్మపథంలో ముందుకు సాగాలి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, అంగజాల రాజు, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, అంబటి సతీష్, శ్యామ్ రావు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, రవికుమార్, అనిల్, నాగేంద్ర, రమేష్ ,బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, కార్యకర్తలు, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పల్లె, పట్టణాల్లో శ్రీరామ నవమి వేడుకలు





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని జూలకుంట ఈదుల బాలాపురం చెన్నాపురం పట్టణంలో మార్కెట్ రోడ్ ఆంజనేయస్వామి గుడిలో సీతారాముల కళ్యాణం ఉత్సవం వాల్మీకి సర్కిల్లో వాల్మీకి మహర్షి ప్రత్యేక పూజలు భగీరథ సర్కిల్లో భగీరథుడు ప్రత్యేక పూజలు సప్తగిరి కాలనీ ఆంజనేయస్వామి గుడి ప్రాంతంలో గీతా నగర్ తదితర వీధులలో చిత్రపటాలను అక్కడ వెలిసిన గుడులలో ప్రత్యేక పూజలతో పాటు ఉదయం నుండి పానాకాలు పెసర బెల్ పెద్ద ఎత్తున వీధులలో గుడ్ అర్చకులు గుడి కమిటీ మెంబర్లు ముఖ్య నాయకులు బత్తాయిలను పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగింది. జులుకుంట, ఈదులబళాపురం లో శ్రీరామ నవమి వేడుకలు, ఈ సందర్భంగా జూలుకుంటలో ఎద్దుల బండ్లు పాత ఊరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రదిక్షణలు చేయగ, భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈదుళబళాపురంలో గ్రామస్థులు తదితరులు రాముడి ఉత్సవాలు జరపగా, స్వామి వారికి కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్ధ ప్రసాదాలు అందించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజలు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## వెంకటాపురంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**రామగిరి మేజర్ న్యూస్:** మన ప్రియతమ నేత రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురంలో ఆదివారం పరిటాల కుటుంబం ఇలవేల్పు దైవం అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు జరుపుకున్నారు. ఎల్లమ్మ దేవాలయాన్ని సుంద రంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా చిన్నారులకు వడపప్పు పానకాన్ని పంపిణీ చేశారు.

## నేడు ఆర్థిక మంత్రి కేశవ్..

### హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పరిశీలన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేడు ( సోమవారం ) హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పరిశీలించనున్నారు. ఆదివారం నియోజకవర్గ పర్యటనకు సంబంధించి వివరాలను రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ వెల్లడించారు. నేడు ఉదయం 10 గంటలకు కాలువ వెడల్పు పనుల పరిశీలనకు హాజరవుతున్నట్లు చెప్పారు. అనంతపురం బళ్లారి జాతీయ రహదారి చిన్న ముష్టూర్ సమీపంలో హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి వజ్రకరూరు మండలం రాగులుపాడు రోడ్డు వరకు కాలువ వెడల్పు పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు.

## ఆర్డిటి సంస్థ నిర్వహించిన క్రికెట్

## ఫైనల్ లో విజేత వెంకటాద్రి పల్లి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆర్ డి టి సంస్థ వారు రెండు నెలలుగా రీజనల్ లెవెల్ లో క్రికెట్ పోటీలు ఆత్మకూరు, వెంకటాద్రిపల్లిలో నిర్వహించారు. ఈ పోటీలు శనివారంతో ముగిసాయి. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వెంకటాద్రి పల్లిలో జరిగింది. ఫైనల్ మ్యాచ్లో వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టుమరియు వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ (ఆత్మకూరు) ఈ రెండు జట్ల మధ్య పోటీ జరిగినది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన వెంకటాద్రిపల్లి జట్టు 15 ఓవర్లలో 129 పరుగులు చేసినది. అనంతరం బ్యాటింగ్ చేసిన వాణి ఇంగ్లీష్ మీడియం జట్టు 50 పరుగులకు ఆల్ అవుట్ అవడంతో వెంకటాద్రి పల్లి జట్టు విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ లో వెంకటాద్రి పల్లి జట్టు క్రీడాకారుడు నితిన్ కుమార్ 75 పరుగులతో చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. ఈ విజయాన్ని సాధించేందుకు కోచింగ్ ఇచ్చిన పిడి సిద్దన్న కు పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు, ఆర్ డి టి సంస్థ వారు మరియు బెలుగుప్ప మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు అందరు అభినందనలు తెలిపారు. క్రికెట్ లో వెంకటాద్రి పల్లి పాఠశాలను ఉన్నత శిఖరాలకు చేర్చినటువంటి పిడి సిద్దన్న ను ప్రత్యేకంగా అభినందించారు.



## దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భాజప



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలం పరిధిలోని నేతివారంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కప్పల సుదర్శన్ ఇంటి పైన పార్టీ జండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని కూటమి ప్రభుత్వంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు .ఈ కార్యక్రమంలో కప్పల లక్ష్మీనారాయణ, ఎల్లూరి యల్లప్ప ,కప్పల రాముడు ,కొండయ్య, వెంకటరామిరెడ్డి,చిన్న రాముడు, రాచర్ల మల్లి,సాకే చంద్ర, కుళ్లాయప్ప, పెద్దన్న, సాకే యుగంధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యకర్తలకు గొప్ప వరం

**-మహిళ ప్రధాన కార్యదర్శి రామసుబ్బులు.**



**చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్:** మన ప్రియతమ నేత, రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం చెన్నై కొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయతీ నామాల గ్రామం బూత్ నెంబర్ 260 నందు అట్టహాసంగా పార్టీ సభ్యత్వం కార్డుల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శి రామసుబ్బులు మాట్లాడుతూ సభ్యత్వ కార్డు ద్వారా ఏదైనాజరిగితే 5లక్షలు భీమా, సాధారణ మరణం మట్టి ఖర్చుల కోసం 10 వేల రూపాయలు, అతి ముఖ్యంగా టిడిపి కుటుంబ సభ్యునిగా గర్వకారణం గౌరవం, ఆత్మ విశ్వాసం ఎక్కువ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో బూత్ కన్వీనర్ పాళ్యంమల్లేష్, ప్రసాద్, నారాయణ స్వామి, శివారెడ్డి, వెంకటరాముడు, సుబ్బారాయుడు, మారుతీ, రామ్మూర్తి, ఆనంద్, బయన్న, వెంకటేష్, రాజు యువత నాయకులు పాళ్యం పవన్, తరుణ్, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**చెన్నై కొత్తపల్లి: మేజర్ న్యూస్:** మండలంలో ఆదివారం పలు గ్రామాలలో శ్రీరామనవమి పండుగ వేడుక ఘనంగా జరిగింది.ఉదయాన్నే భక్తులు రామాలయం కు వెళ్లి సీతారామాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రధానంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగింపు చేశారు. అదేవిధంగా చెన్నేకొత్తపల్లి,మేడాపురం పైలబోయినపల్లి తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు తీర్థ. ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**రొద్దం, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కేఈ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ స్థాపన దివాస్ జిల్లా కో కన్వీనర్ నీరు గంటి వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భారతదేశంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకురావడం జరిగిందన్నారు.భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతూ ప్రపంచంలో దేశాన్ని ఒక ఆదర్శంగా నిలపడం ప్రధాని వల్ల సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగాధరప్ప, మహాదేవ, ప్రధాన కార్యదర్శులు, తోగట రవిశంకర్, మనోహర్, ఉపాధ్యక్షులు తిప్పేస్వామి, మోహన్ రాజు, ప్రకాష్ శ్రీనివాస్ రెడ్డి, చిక్కప చంద్రశేఖర్ రెడ్డి, నాగప్ప శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. గోరంట్ల మండలంలోని ప్రతి కార్యకర్త ఇంటిపైన జెండా ఎగరవేయడం జరిగింది. అలాగే బీజేపీ పార్టీ ఆఫీస్ నందు గోరంట్ల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు బిజెపి పార్టీ జెండా ఎగరవేసి స్వీట్లు పంచుకొని ఒక పండుగలాగా ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, భజంత్రీ శంకర, కాటేపల్లి అశ్వత గంగాధర్, ముంతాజ్ అమ్మ, కుర్రంజినేయులు, కాచర్ల హరీష్, కాటేపల్లి నరేష్, అశోక్, లక్ష్మీదేవి, రామంజి నమ్మ, తుకారం, జెకె జగన్, గుంటి పల్లి చంద్ర, కొత్తిమీర వెంకటేష్, ముద్దు కృష్ణ, జగన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గొడసలపల్లి ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని గొడసలపల్లిలో ఆదివారం శ్రీ బయలు ఆంజనేయస్వామి నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాల్వ శ్రీనివాసులను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాద వినియోగాలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సోమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్, నాయకులు భీమ్లింగా, తెదేపా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. రెడ్డివారిపల్లె నందు విశ్రాంత లెక్చరర్ మేకల రామ చంద్ర, పుల్లగూర రామకృష్ణ దంపతులు శ్రీరాముని కళ్యాణో త్సవం ఘనంగా నిర్వహించారు. ఊరం తా పాల్గొని ఈ శుభ కార్యాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని అమ్మాజాన్ దంపతులు ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల లో ఆయా గ్రామ పెద్దల సమక్షంలో రాములోరి కల్యాణాన్ని ఘనంగా నిర్వ హించి తీర్థ ప్రసాదాలు భక్తాదులకు అంద జేశారు. రాత్రి సమయంలో దేవుని విగ్రహాలు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## భక్తిశ్రద్ధలతో రాములోరి కళ్యాణం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని పలు దేవాలయాల్లో శ్రీరామచంద్రుని కళ్యాణం భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. స్థానిక పాత ఊరులోనిసూర్యచంద్ర అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు ప్రత్యేకంగా నిర్మించిన కళ్యాణ వేదికపై శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తుల సమక్షంలో వేద పండితుల ఆధ్వర్యంలో భద్రాద్రి ఆలయం లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ సుముహూర్తంలో కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు వీక్షించడానికి స్థానికులతో పాటు దూర ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. భక్తులకు అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని జిల్లాలోని కోదండ రామాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయాల వద్ద ఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా స్థానికంగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. రామాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయాల వద్ద భక్తుల తాకిడికి అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. సీతారాముల వారి కళ్యాణోత్సవాలు, శోభాయాత్రలు, ఉట్ల పరుషలు నిర్వహించిన దేవాలయాల వద్ద మరింత లోతుగా నిఘా వేశారు. అంతేకాకుండా... డ్రోన్ కెమేరాల ద్వారా ప్రత్యేక నిఘా వేసి శ్రీరామ నవమి వేడుకలు జరుగుతున్న దేవాలయాల పరిసరాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణలపై దృష్టి పెట్టారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం.. జెండా ఆవిష్కరణ



సింగనమల మేజర్ న్యూస్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగనమల మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ వల్ల దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా యావత్ ప్రజానీకానికి లబ్ధి చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షుడు అంజన్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలో సైదాపురం ఆంజనేయస్వామి దేవ స్థానం ముందు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సం దర్భంగా ఆ పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. 1980 ఏప్రిల్ ఆరో తేదీ దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి అధ్యక్షతన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అప్పటి నుంచి ఇప్పటివరకు ఎదురైన టువంటి ఆటుపోట్లు ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడుతూ నేడు దేశంలో అధికారంలో ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక పథకాలు పై ఈరోజు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రోద్దం ఉత్తమ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుదిలి సుదర్శన్ , ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుటాగుళ్ల వెంకటేష్ ,ఆర్గానిక్ శరత్ కుమార్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు డి ఎల్ ఆంజనేయులు , గిరిజమ్మ ,జిల్లా కార్యదర్శి నాగార్జున ,జోనల్ ఇంచార్జ్ హరి నాయక్, సీనియర్ నాయకులు జెట్టి ఆంజనేయులు,



మాజీ పట్టణ అధ్యక్షులు నంది శెట్టి బాబు, మైనార్టీ నాయకులు షేక్ మైనుద్దీన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆనంద్ , సీనియర్ నాయకులు ఎంపీ కుంట ఉత్తమ్ రెడ్డి ,టెంకాయల కిష్టప్ప, అసెంబ్లీ కో కన్వీనర్ ఆదినారాయణ, సుమో తిమ్మరాజు, ఓబీసీ మోర్చా శ్రీనివాసులు , ఆవుల శ్రీనివాసులు, రామయ్య,ఫక్రుద్దీన్ ,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ లో ఆదివారం బిజెపి ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. 1980 ఆరో తారీకు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి అధ్యక్షతన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అప్పటి నుంచి ఇప్పటివరకు హాట్ పోట్లు ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి మాట్లాడుతూ నేడు దేశం లోనే అధికారంలో ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక ప్రభుత్వ పథకాల పై మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ స్టేట్ ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, అశ, మేకల వెంకటరమణ , మాజీ మండల అధ్యక్షుడు సున్నం పల్లి రంగారెడ్డి , రాజశేఖర్ , ఆకుతోటపల్లి కిష్టప్ప, రాజు, కార్పెంటర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## డ్రైవర్లపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిద్దాం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: డ్రైవర్ పై జరుగుతున్న దాడులను కలిసికట్టుగా వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ డ్రైవర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట శివ, మండల అధ్యక్షుడు చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాడులు వ్యతిరేకత తో పాటు ప్రతి డ్రైవర్ భీమాని తీసుకోవాలన్నారు. తద్వారా భవిష్యత్తులో కుటుంబానికి ఆశగా ఉంటుందన్నారు. డ్రైవర్ల అభివృద్ధి కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పులమతిలో సీతారాముల రథోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలంలోని పులమతి గ్రామంలో ఆదివారం సీతారాముల రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో వెలసిన సీతారాముల విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు, బ్రాహ్మణ హోమం నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను దేవాలయం నుంచి రథోత్సవం వరకు మోసుకుని వెళ్లి రథోత్సవంలో కూర్చోబెట్టారు. దేవాలయం నుండి బస్టాండు వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం వరకు ఊరేగించారు. స్వామి వారిని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రజోత్సవంకు వచ్చిన భక్తులకు అన్నదానం. పానకం, పెసర ఖ్యాతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, ఎంపిటిసి సమస్యలు నాగజ్యోతి పాటు గ్రామ పెద్దలు భక్తులు ఇతరులు పాల్గొన్నారు.

## బిసలమానేంపల్లిలో సీతారాములు ఊరేగింపు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల వ్యాప్తంగా శ్రీరామనవమి పండుగ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బిసలమానేపల్లిలో సీతారాముల ఊరేగింపు, స్వామి వారు గ్రామ వీధుల్లో ఊరేగింపు లో గ్రామస్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదం అందుకుంటూ ఊరేగింపు జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మానేపల్లి ఎస్సీ కాలనీలో శ్రీరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు, మండల ప్రాంతాల్లో , పెసర బేడలు, పానకాలు. అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

# బీసీ వెల్ఫేర్ హాస్టల్ చెట్టు నరికివేత..

**పరిగి మేజర్ న్యూస్:** పెనుకొండ నియోజవర్గం పరిగి మండలం కొడిగేనహళ్ళీ బీసీ హాస్టల్లో ఆవరణంలో ఉన్న చెట్లను 15 రోజుల క్రితం నరికి వేయటం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ఒకపక్క మొక్కలు నాటుమని పిలుపునిస్తుండగా మరోపక్క ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయటం చర్చనీయాంశం గా మారింది. ఈ విషయం తెలుసుకున్న పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి బీసీ హాస్టల్ వార్డెన్ చిన్నయ్య నూ సిబ్బందిని ప్రశ్నించారు. అనుమతి లేకుండా చెట్లను నరకడం సబబు కాదని అన్నారు. చెట్లు నరికిన విషయం ఫారెస్ట్ ఆఫీసర్ శివరామ్ ఉషకు ఫోన్ లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఒకపక్క హరితహారాన్ని ప్రోత్సహిస్తుండగా మరోపక్క ప్రభుత్వం అధికారులు పరిగి కి చెందిన విలేకరి అండదండలతో చెట్లను నరికివేయించటం విమర్శలకు తావిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెట్లను నరికివేయాలంటే ముందుగా సంబంధిత శాఖ అధికారుల నుండి అనుమతి తీసుకున్న తర్వాత చెట్లను నరకాల్సి ఉంటుంది. అయితే ఏలాంటి అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడటం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ఈ



విషయం పై బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ చిన్నయ్య నూ నేటి సూర్య పాత్రికేయులు వివరణ కోసం ప్రయత్నించగా ఎట్టకేలకు స్పందించారు. గత 40సంవత్సరాల క్రితం బీసీ హాస్టల్ నిర్మించారు. ప్రస్తుతం 87మంది విద్యార్థులు ఉన్నారు ఇప్పుడూ శిథిలవస్థకు చేరుకోవటంతో వర్షకాలంలో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటీవలి కొత్త బిల్డింగ్ నిర్మాణం కొరకు చెట్టలను తొలగించాల్సి వచ్చింది ఈ విషయం ఉన్నత అధికారులకు తెలియజేసాము అని తెలిపారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

## – ఘనంగా శ్రీసీతారాముల వారి కళ్యాణోత్సవం – ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని శ్రీ కోదండ రామాలయంలో ఈరోజు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా... స్వామి వార్ల పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు దేవతా మూర్తులకు సమర్పించారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి దంపతులు శ్రీ సీతారాముల వారికి కళ్యాణం జరిపారు.. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ఎస్పీ శ్రీ సీతారాముల స్వామి వార్లను వేడుకున్నారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం తర్వాత భారీ ఎత్తున జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, సి.ఐ లు



ధరణీకిశోర్, హేమంత్ కుమార్ , శేఖర్, జయపాల్ రెడ్డి, ఆర్ ఐ లు మధు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఒ రవిరాంనాయక్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సూర్యకుమార్,



లక్ష్మినారాయణ, ఆనంద్, సరోజ, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ , నాగరాజు, లింగమయ్య, పలువురు ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హాకీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

## – 15వ రాష్ట్రస్థాయి హాకీ టోర్నీ ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్

**ధర్మవరం మేజర్ న్యూస్:** హాకీ క్రీడకు పూర్వవైభ వాన్ని తీసుకువస్తామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకు మార్యాదవ్ పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో 15వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నీని మంత్రిసత్యకుమార్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రారంబిం చారు. ముందుగా హాకీ క్రీడాలతో గౌరవం దనం స్వీకరించారు. ఈటోర్నీలో రాష్ట్ర వ్యాప్తంగా 22 జట్టుపాల్గొన్నాయి. వీరిని మంత్రి పరిచయం చేసుకు న్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... చదువు తోపాటు క్రీడలు చాలా అవసరమన్నారు. క్రీడల వల్ల ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తా మన్నారు. అంతేకాకుండా క్రీడల వల ఎంతో మంది ఉద్యోగాలు పొందారు. ఊక అశ్వర్థ నారాయణ మెమోరియల్ జ్ఞాపకార్థం ఈ




టోర్నీ నిర్వహించడం సంతోషంగా ఉంది. హాకీ అంటే మొదట గుర్తుకు వచ్చేది ధర్మవర మే అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంధనాథం సూర్యప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్, రాష్ట్ర కోశాధికారి థామస్, సౌత్ రైల్వే ఆఫీసర్ గీతారెడ్డి పాల్గొన్నారు.

### మొదటి రోజు టోర్నీ..

ఆదివారం మొదటి రోజు జరిగిన టోర్నీలో పలుజట్లు



గెలుపొందాయని నిర్వహణ తెలిపారు. ముందుగా చిత్తూరు-కాకినాడ జట్లు తలపడగా 10-0 గోల్స్ తేడాతో కాకినాడ గెలుపొందింది. ప్రకాశం-నంద్యాల జట్టు తలపడగా 5-0 గోల్స్ తేడాతో ప్రకాశం జట్టు విజేతగా నిలవగా విశాఖపట్నం-శ్రీకాకుళం చెట్లు తలపడగా 3-2 గోల్స్ తేడాతో శ్రీకాకుళం జట్టు విజయం సాధించింది. అన్నమయ్య-మాన్యం జట్టు తలపడగా 5-0 గోల్స్ తేడాతో అన్నమయ్య, తిరుపతి- నెల్లూరు జట్టు తలపడగా 5-0 గోల్స్ తేడాతో తిరుపతి జట్టు, అనకాపల్లి-వెస్ట్ గోదావరి చెట్లు తలపడగా 2-0 గోల్స్ తేడాతో అనకాపల్లి, కడప-కర్నూల్ జట్టు తలపడగా 12-0 గోల్స్ తేడాతో కడప జట్టు విజేతలుగా నిలిచాయి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# ముదిరెడ్డిపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ముదిరెడ్డిపల్లిలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు, శ్రీ సీతా రాముల స్వామివారికి ఆలయ అర్చకులు ఉదయం నుంచి అభిషేకములు, అర్చనలు మంట పారాధన, విష్ణు సహస్రనామ హెూమము, మహా పూర్ణహుతి, ప్రత్యేక పూజలుతో సీతారాముల కళ్యాణం మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంత భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ కృపకు పాత్రులై శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తాదులకు పానకం వడపప్పు, అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం శ్రీ సీతారామ స్వాముల వారికి ముదిరెడ్డిపల్లి గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. సోమవారం శ్రీ సీతారాముల వారికి వసంతోత్సవం, పట్టాభిషేకం మహెూత్సవము, నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కౌన్సిలర్ మద్దన జయరాములు, అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్ (స్వామి) ఆలయ ధర్మకర్త చింతా గోపాల్, ఉపాధ్యక్షులు ఎస్ మంజునాథ్, పల్లా చంద్రమోహన్, సెక్రటరీ డి సీ రఘు, ఎం శ్రీధర్ బాబు, జాయింట్ సెక్రెటరీలు పామి శెట్టి రంగా, ట్రెజరర్ చింతా రామాంజనేయులు, చింత గోపాల్, వైఎస్ విశ్వనాథ్, సలహాదారులు ఎంసీ ఓబులేసు, రామాంజనేయులు, నీలూరి వెంకట్రాముడు, డైరెక్టర్స్ ఆదిశేషు భాస్కర్ బాలం హరి, బి వెంకటేషులు, దాసరి ఆదప్ప, మనోహర్ ఆర్ సి ఆనంద్ తిప్పయ్య మంచాల బాలాజీ, గీత మధు, వై ఎస్ రమేష్, అలంకార సేవా బృందం, ముదిరెడ్డిపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## – వేడుకలో పాల్గొన్న మంత్రి సవితమ్మ – రాతి దూలం పోటీలు ఏర్పాటు

గోరంట్ల, మేజర్ న్యూస్ : శ్రీ రామనవమి పండుగ సందర్బంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని కసిరెడ్డి పల్లి వద్దవున్నా మరవ ఆంజనేయ స్వామి దేవలయా లలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలకు రాష్ట్ర చేనేత బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. వేడుకలో భాగంగా మరవ ఆంజనేయ స్వామి దేవాలయం



నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ఎద్దులకు రాతి దూలం పోటీ నిర్వహించగా ఈ పోటీలను సీఐ బోయశేఖర్ ప్రారంభిచడం జరిగింది. ఈ పోటీలో వైయస్ఆర్ జిల్లాలోని వేమలకు చెందిన వీరాంజనేయులు ఎద్దులు ఫస్ట్ ప్రైజును రూ.25000ల నగదును గెలిచేకున్నాయి. మీదపురం కూ చెందిన ఎద్దులు ధ్వితీయ స్థానం లో నిలిచి రూ.15000ల నగదు పూరిస్కారని పొందయి. చేనేకొత్త పల్లి చెందిన ఎద్దులు తృతీయ స్థానం నిలువగా వారికీ పదివేలు నగదు దక్కించుకొన్నాయి. పోటీ లో విజేతలుగా నిలిచినా ఎద్దుల యాజమానులకు మంత్రి సవితమ్మ చేతులమీదగా నగదు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడతు సంప్రదాయాలను గుర్తు చేస్తూ రాతి దూలం పోటీలను ఏర్పాటు చేయడం ఆనందదాయకమని ఆమె అన్నారు. పండుగ సందర్భంగా రాతి దూలం ఎద్దుల బండ్ల పోటీ నిర్వహించడం జరుగుతుంది. నేటి ఆధునిక యువతకు పురాతన మన సంప్రదాయ పోటీ తెలిపాలన్నారు. పోటీ నిర్వహించినందుకు శ్రీధర్ ను అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బాలకృష్ణ చౌదరి, బొబ్బిలి రామమోహన్, వేణు గోపాల్, గిరిధర్, గౌస్, అంజుతుల్లా, జయరాం సోముతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన

# రాష్ట్ర హాకీ పోటీలు

**-టర్ఫ్ కోర్టు త్వరలో నిర్మిస్తాం**
**-ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఈ నెల 6 తేదీ నుంచి 9వ తేదీ వరకు 15 వ ఏపీ స్టేట్ ఛాంపియన్షిప్ హాకీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. తొలుత క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన క్రీడాకారులకు ఇరువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని తెలిపారు. మన ధర్మారంలో రాష్ట్రంలోని హాకీ క్రీడా కారులను ఒక చోటికి చేర్చి పోటీ నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయమని నిర్వాహకులను అభినందించారు. ఊక అశ్వత్త నారాయణ మెమోరియల్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు, చిలక మధుసూదన్ రెడ్డి, తదుపరి ఏపీ స్టేట్ ఉపాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, స్టేట్ అధ్యక్షులు చానుక రాజు, స్టేట్ కార్యదర్శి హర్షవర్ధన్, స్టేట్ కోశాధికారి థామస్, సౌత్ రైల్వే ఆఫీసర్ కత్తి గీతారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం ఒకటవ రోజు జరిగిన హాకీ పోటీలు వివరాలను నిర్వాహకులు తెలుపుతూ చిత్తూర్-కాకినాడ తరపడగా 10 గోల్తో కాకినాడ విజయం, ప్రకాశం-నంద్యాల తలపడగా ఐదు గోల్తో ప్రకాశం విజేత, విశాఖపట్నం-శ్రీకాకుళం తో తలపడగా శ్రీకాకుళం 3.2 గోల్తో విజేత, అన్నమయ్య-మాన్యం తలపడగా అన్నమయ్య 5 గోల్తో విజేత, తిరుపతి-నెల్లూరు తలపడగా తిరుపతి ఐదు కోల్ తో విజేత, అనకాపల్లి-వెస్ట్ గోదావరి తలపడగా రెండు గోల్తో అనకాపల్లి విజేత, కడప-కర్నూలు తలపడగా 12 గోలుతో కడప విజేత గా నిలిచారు. ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 22 టీములకు 440 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డి. చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, శ్యామ్ రావు, కృష్ణాపురం జమీర్, పోతుకుంట రాజు, బిల్లే శ్రీనివాసులు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ ,బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ సంస్కృతి తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిదే

**-పరిటాల కుటుంబంపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకో**
**-వ్యక్తిగత హత్యకు రాజకీయరంగు పులమడం తోపుదుర్తి కుటుంబానికి చెల్లు -టిడిపి వాల్మీకి సంఘం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రశాంతంగా ఉన్నరాప్తాడు నియోజకవర్గంలో ఫ్యాక్షన్ను ప్రోత్సహించి, కులాల మధ్య చిచ్చు పెట్టే సంస్కృతి నీదని, గ్రామాలన్నీ ప్రశాంతంగా ఉండటంతో పాటు అందరు ప్రశాంతంగాజీవించాలని కోరుకునేది పరిటాల కుటుంబానిదని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై టీడీపీ వాల్మీకి సంఘం నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం స్థానికగాంధీనగర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వాల్మీకి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొట్టు కిష్టా, నాయకులు జింకల రాజన్న, పూజా మొబైల్ సాయి, చిన్న వీరప్ప, విశ్వ , జంగం నరసింహులు,లు మాట్లాడుతూ.... రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో పది రోజుల క్రితం జరిగిన చిన్న గొడవ మధ్య కురవ లింగమయ్య చనిపోతే దానికి ఫ్యాక్షన్ అంట కడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసరంగా పరిటాల శ్రీరామ్ పై ఆరోపణలు చేయడం తగదన్నారు. 2019 ఎన్నికల తరువాత నియోజకవర్గంలో పార్టీతో పాటు కార్యకర్తల కష్ట కాలంలో ఉంటే ఏకతాటిపై తెచ్చిన వ్యక్తి పరిటాల శ్రీరామ్ అన్నారు. 2024 ఎన్నికల్లో బీసీ వ్యక్తికి పార్టీ టికెట్ కేటాయిస్తే పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సత్య కుమార్ యాదవ్ గెలుపుకు కృషి చేశామన్నారు. నీవు 2014 ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత మూడేళ్లు పాటు మీ కార్యకర్తలను గాలికి వదిలేసి బెంగళూరులో తలదాచుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కానీ పరిటాల కుటుంబం గెలిచిన, ఓడిన పార్టీ కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడారన్నారు. ఇకపై కుల రాజకీయాలు మానుకొని లేదంటే బీసీలే తరిమికొట్టే పరిస్థితి తెచ్చుకోవద్దని వారు హెచ్చరించారు. హైదరాబాద్ కారు కారు బాంబు కేసులో తోపుదుర్తి హస్తం ఉందన్నది రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలుసు అన్నారు. ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకొని నియోజకవర్గా న్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న పరిటాల కుటుంబానికి సహకరిస్తే ఎన్నికల్లో 10 శాతం కోట్లయిన పడతాయని లేదంటే రాజకీయంగా భూస్థాపితం కాక తప్పదన్నారు.

# గొట్లూరు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరులో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ తో కలిసి ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. తర్వాత మంత్రి రాష్ట్ర ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సిరిసంపదలతో, సుఖసంతోషాలతో జీవించాలనే మనస్ఫూర్తి ఆకాంక్షతో పూజలు చేసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, శాంతి, భద్రత మరియు సమగ్ర అభివృద్ధి సాధ్యపడాలని ఆంజనేయ స్వామి దయ కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఉట్ల పరుషను కూడా మంత్రి తిలకించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూ, కులమతాలకతీతంగా ప్రజలు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం. ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, అంగజాల రాజు, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, అంబటి సతీష్, శ్యామ్ రావు, కార్యకర్తలు, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలను పరిష్కరించండి

**-మంత్రి సత్య కుమార్ కు గూడ్స్ షెడ్ కొట్టాల వాసుల వినతి.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని గూడ్స్ షెడ్ కొట్టాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మం త్రి సత్యకుమార్యాదవ్కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం కాలనీకి వచ్చిన మంత్రి సత్యకుమార్యాదవ్ను కలిసి కాలనీ సమస్యలను విన్నవించారు. కాలనీలో 400 కుటుంబాలు ఉన్నాయని, కాలనీకి ప్రధాన రహదారి లేదన్నారు. అంతేకాకుం డా కాలనీలోని సీసీరోడ్లు, డ్రైనేజీలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మత్తులు చేయించాలని మంత్రికి విన్నవించారు. అదేవిధంగా కాలనీలో పేదలకు ప్రభుత్వం ఇంటిపట్టాలు మంజూరు చేసిన వారికిహౌసింగ్ వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో సిఐటీయూ మం డల కన్వీనర్ జేవీరమణ, కాలనీ వాసులు ఉన్నారు.

## అలరించిన రామమయం నృత్యరూపకం



**ధర్మవరం మేజర్ న్యూస్:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ కోదండరామస్వామి ఆలయంలో శ్రీలలిత నాట్యకళా నికేతన్ శిష్యబృందం అలరించిన అంతారామమాయం నృత్యరూపకం పలువురిని అబ్బురపరిచింది. నాట్య గురువులు బాబాబాలాజీ, కమల బాలాజీ, రామలాలిత్య శిష్యబృందం 30 మంది కళాకారులు శనివారం రాత్రి ఆలయంలో భరతనాట్యం, కూచిపూడి నాట్యంతో పాటు అంతరామమాయం నృత్య రూపకం ప్రదర్శించారు. ఈ ప్రదర్శన పలువురిని తన్మయం చేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు గురువులను, కళాకారులను మెమొంటోలతో సత్కరించారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి విరాళం అందజేసిన బుట్ట గోవిందరాజులు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రానికి చెందిన బుట్ట గోవింద రాజులు శ్రీ సంగమే శ్వర ట్రిక్స్ నిర్వాహకులు ఆదివారం శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి 25,116 /- నూతన రథ నిర్మాణ నిర్వాహకులకు అంకె సంఘప్ప కూ కుటుంబ సభ్యులు కూడేరు ఎంపీటీసీ రామాంజనేయులు తో కలిసి అందజేశారు. ఆలయ అర్చకులు మహేష్ స్వామి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి శాలవాలతో సన్మానించారు, ఈ సందర్భంగా విరాళాధాతలు మాట్లాడుతూ. ఈ సంవత్సరం జరిగే రథోత్సవానికి నూతన రథ నిర్మాణాన్ని చెప్పటం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో అంకె సంగప్ప, తోపుదుర్తి రామాంజనేయులు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## పదవ డివిజన్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని 10వ డివిజన్ లో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు,సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ లింగమయ్యలు హాజరై శ్రీరాముడికి టెంకాయలు కొట్టి కాలనీవాసులకు పానకం అందించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి మార్గం అనుసరణీయం అన్నారు. ఏకపత్ని వ్రతుడిగా ఒకే భార్య, సద్గుణాలు కలిగి, ధర్మ పాలన కొనసాగించాలన్నారు. శ్రీరామ అని పలికినా మనకు పుణ్యం వస్తుందని పెద్దలు చెబుతారని తెలిపారు. ప్రజలందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు అందజేశారు.వేడుకల్లో శ్రీనివాసులు,విజయ్, నాగరాజు,చంద్రశేఖర్,దుర్గా, మంజు,సాదిక్,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం..

### - ఫ్యాప్టో చైర్మన్ గా ఎన్నికైన శ్రీనివాస్ నాయక్ కు అభినందనలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఆహ్వానంతో ప్రారంభమైంది. ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. ఫ్యాప్టో చైర్మన్ గా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఎన్నిక కావడం పట్ల వారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో 117 రద్దుకు సంబంధించి అసంబద్ధమైన సంస్కరణలపై ఉద్యమిస్తామని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. అనంతరం పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు వజీర్ భాష, అశోక్ నాయక్, కమిటీ సభ్యులు నరసింహులు, రమేష్ రెడ్డి, సూరి నాగిరెడ్డి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణ నాయక్, హుస్సేన్ ఖాన్, ఆదినారాయణ, ఫక్రుద్దీన్, హుస్సేన్ పీరా, వెంకటేశ్వర రెడ్డి,రహంతుల్లా, నారాయణరెడ్డి, గుర్రప్ప తదితర ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రాయల్ నగర్ లో ఉరేసుకుని మాల్యవంతం రత్న అనే వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటి నా అనంతపురం ప్రభుత్వా సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో ఆమె భరించలేక తీపుర మనస్థాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లింగమయ్య కుటుంబానికి అండగా నిలుద్దాం

### - కురుబ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిల్లే మంజునాథ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కొద్ది రోజులు క్రింద రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ లింగమయ్య హత్య విషయం అందరికి తెలిసిందే .. అతని కుమారుడు మీడియా ముందు పరిటాల సునితమ్మ కుటుంబము నుంచి మాకు ప్రాణహాని ఉందని తెలియచేయడం అందరూ గమనించారు..కావున ఆ కుటుంబానికి అండగా ప్రతిఒక్క కురుబ కులస్థుడి ఇంటికి ఒక్క కురుబ కులస్థుడు బయటికి వచ్చి మద్దతు సపోర్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి. జిల్లాలో కురుబలకు రాజకీయంగా ముందుకు తీసుకు వచ్చిన ఘనత ఒక్క జగన్ కే దక్కుతుంది. ఈ నెల 8వ తేదీ మంగళవారం రోజున కురుబ లింగమయ్య కుటుంబాని పరామర్శించడానికి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ కి కురుబ సంఘం, యువజన సంఘం పాపిరెడ్డిపల్లికి వచ్చి మద్దతు తెలిపాలని కోరుకుంటున్నాము.. అలాగే కురుబలకు అండగా జగన్ నిలబడాలని కోరుదాం. భవిష్యత్తులో కురుబల మీద ఎటువంటి దాడులు హత్యలు జరగకుండా మనం అడుగు ముందుకు వేద్దాం. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన కురుబలు వైసిపికి పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలియచేశారు.

## ఆంజనేయస్వామి దేవస్థాన ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని గొడసలపల్లి గ్రామం లో ఆదివారం బయలు ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద, లిశ్రీ రామ నవమి సందర్భంగా, నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపనలి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని, దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన రాయదుర్గం నియోజకవర్గం వై,యస్,ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఈ కార్యక్రమంలో హీరేహాళ్ మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి ,మురడి మాజీ ఆలయ చైర్మన్ పద్మనాభ రెడ్డి, జిల్లా కోశాధికారి, పాటిల్ నాగిరెడ్డి, టౌన్ కన్వీనర్, శ్రీనివాస్ యాదవ్, బూత్ కన్వీనర్ అంజిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు, రామకృష్ణ రెడ్డి, శివరాం రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు హనుమంత్ రెడ్డి, మైనార్టీ నాయకులు, రహంతుల్లా, పాటిల్ సోమశేఖర్ రెడ్డి,మరియు మండల వివిధ అనుబంధ విభగాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉదయం 6 గంటలకు సుప్రభాతం ,9 గంటల వరకు అభిషేకాలు లి10 గంటల నుండి శ్రీరామదండు వారిచే కార్యక్రమం 11 గంటల నుండి శ్రీ సీతారాముల ఎదుర్కోలు ఉత్సవము కల్యాణోత్సవం అభిజిత్ లగ్నంలో జరిగినది. కళ్యాణ అనంతరం బాబా వారికి చందనోత్సవం జరిగినది ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ శివకుమార్ మాట్లాడుతూ బాబా సజీవంగా ఉన్న రోజుల్లో హిందూ ముస్లింల మతసామరస్య కొరకు ఉదయం శ్రీరాముని సాయంకాలం చందనోత్సవం జరిపే వారిని ఆచారాన్ని బాబా దేవాలయంలో కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సాయి అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం రుక్మిణి చేయగా రమేష్ డాక్టర్ నవజ్యోతి, రాఘవేంద్ర, శ్వేత, రామకుమార్, ఇందిరా దంపతులు సేవాకర్తలుగా



కళ్యాణ తంతును నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసార వితరణ నారాయణ సేవ జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీరాములు దేవేంద్రనాథ్ నాగరాజు కోదండ రామస్వామి భజన బృందం మాతృమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నవమి నాడు పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం ఆనందదాయకం : ఎంపీపీ

ముదిగుబ్బ,మేజర్ న్యూస్: అత్యంత పవిత్రమైన ప్రాముఖ్యత కలిగిన శ్రీరామ నవమి పర్వదినం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషదాయకం.. దేశ భవిష్యత్తుకు శుభసూచకమని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ దేశ సమగ్రత, సార్వభౌమత్వం పరిరక్షణ, అవినీతి రహిత పాలన, ప్రజా సంక్షేమం అభివృద్ధి కి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు విప్లవాత్మక చర్యల వలన దేశ ఖ్యాతి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందింది అన్నారు. కట్టుబడిన సిద్ధాంతాల కోసం అవినీతి కి అక్రమాలకు ఇవ్వక వాజ్పాయ్ ఆధ్వర్యంలో బిజెపి అధికారాన్ని తృణ ప్రాయంగా వదులుకోవడం జరిగిందన్నారు. ఎన్నివత్తులు ఆటంకాలు ఎదురైనా దేశ సమగ్రత కోసం పోక్రాన్ 2 అణు పరీక్షలు నిర్వహించడం, కార్గిల్ విజయం సాధించడం, చైనా దుందుడుకు యత్నాలను అడ్డుకోవడం, దురాక్రమణ దారుల శిబిరాలపై దాడులు చేయడం వంటి చర్యలు బిజెపి పాలనలో సాధ్యం అయ్యాయన్నారు. తేజ సమగ్రాభివృద్ధికి ఆత్మ నిర్భయ ద్వారా చేపట్టిన చర్యల కారణంగా దేశం స్వయం సమృద్ధి సాధించిందన్నారు. కాశ్మీర్



ప్రత్యేక ప్రతిపత్తిని తొలగిం చడం, కుల మతాల కతీతంగా పౌరులందరూ సమానమని కామన్ సివిల్ కోడ్ చేపట్టడం జరిగిందన్నారు. భయ పడే స్థాయి నుంచి భయపెట్టే స్థాయికి భారత్ ను రూపొందించడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ అందిస్తున్న ప్రజారంజక పాలనకు అన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమ మద్దతు తెలపడం జరిగిందన్నారు. క్రమశిక్షణ గల నాయకులు, కార్యకర్తలు గల పార్టీ బిజెపి అని పార్టీ అభివృద్ధికి అందరూ తమ వంతు సాయం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి, బీజేవైఎం కార్యదర్శి కుల్లాయప్ప, ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, రామాంజనేయులు, చిన్న కోట్ల రాజా, రాము, తిరుపాల్ నాయక్, దేవుడు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వ్యక్తి దారుణ హత్య

### - రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ అత్యంత సమీపంలో ఘటన - మద్యం మత్తులో ఘర్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రహమత్ నగర్ లో అత్యంత దారుణమైన ఘటన చోటు చేసుకుంది. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు అత్యంత సమీపంలో ఘటన జరగడం అత్యంత చర్చనీయాంశంగా మారింది. నగరంలోని లింగమయ్య బిర్యానీ సెంటర్ లో కార్మికులుగా పనిచేసే నూర్ మొహమ్మద్, శ్రీధర్, గణేష్ ముగ్గురు రహమత్ నగర్ లోని శ్రీధర్ ఇంటి వద్ద ఆదివారం కావడంతో పార్టీ చేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా వారి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మాట మాట పెరుగుతూ ఒకరిని ఒకరు దూషించుకుంటూ ఘర్షణకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా శ్రీధర్, గణేష్ లు ఏకమై నూర్ మొహమ్మద్ పై కత్తి రాడ్డుతో విచక్షణ రాహిత్యంతో ఒక్కసారిగా దాడి చేశారు. దీంతో వారిని కొద్దిసేపు ధైర్యంగా ఎదుర్కొన్నాడు. కానీ వారు ఒక్కసారిగా దాడికి పాల్పడడంతో తీవ్ర గాయాలతో రహమత్ నగర్ లోని వీధిలో అపస్మారక స్థితిలో పడిపోయాడు. దీంతో గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు



నిర్ధారించారు. నగరంలో అత్యంత దారుణమైన ఘటన చోటు చేసుకోవడంతో ఒక్కసారిగా నగరం ఉలిక్కిపడింది. ఈ అంశానికి సంబంధించి అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు ప్రధానంగా ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో ఈ వ్యవహారం సాగిందా లేక కార్మికుల మధ్య నెలకొన్న పాత కక్షలు ఏ ప్రధాన కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. లేక ఇతర అంశం ఏదైనా ఈ వ్యవహారంలో దాగి ఉందా అనే ప్రశ్నలు పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతున్నాయి. దీంతో ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ చేసి నిజా నిజాలు తీర్చాలని కోరుతున్నారు. సంఘటన స్థలాన్ని రెండవ పట్టణ సీఐ పరిశీలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యానికి గురై మూడు ఆవులు మృతి

### - రెండు ఆవుల పరిస్థితి విషమం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తీవ్ర అనారోగ్యానికి గురై ఆదివారం స్థానిక పాత ఊరికి చెందిన జల్లిపల్లి రాజు అనే రైతుకు చెందిన మూడు ఆవులు అకస్మాత్తుగా మృతి చెందగా, మరో రెండు ఆవుల పరిస్థితి విషమంగా ఉంది. బాధిత రైతు రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పాడి ఆవుల ద్వారా జీవనోపాధి పొందుతు న్నానని, ప్రతిరోజు లాగే ఆదివారం పశు వుల ను పశువుల పాకలో కట్టి వేయడం జరిగిందన్నారు. మధ్యాహ్నం తీవ్ర ఎండ తాకిడికి గురై



మూడు ఆవులు మృతి చెందగా, మరో రెండు ఆవుల పరిస్థితి విషమంగా ఉందన్నారు. సుమారు మూడు లక్షల వరకు నష్టపోయినట్లు ఆయన తెలిపారు. ఉన్నపలంగా జీవనోపాధి కోల్పోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మంత్రి దృష్టికి గ్రామ సమస్యలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలో వెనుకబడిన గ్రామాలైన పైపేడు, మద్దన్నగారి పల్లి, ఒడ్డు కింద తండా, కోటి రెడ్డి పల్లి, దేవరగుడిపల్లి, కొండ గట్టుపల్లి, చించుగారి పల్లి తండాలో నెలకొన్న సమస్యలను ఆదివారం రాష్ట్ర విద్యా వైద్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రజల సమస్యలు తీర్చడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్నదాని నరసింహ యాదవ్ తెలిపారు. మారు మూల గ్రామాలలో కనీస మౌలిక వసతులు, రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నా రని, నిత్యం తాగు నీరు లభించక చేద బావి నుండి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఉన్న కొద్దిపాటి నీరు కలు షితం కావడంతో ప్రజల అనారోగ్యాల గురి అవుతున్నారని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గ్రామాలలో శుద్ధి జల కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలలోని పరిస్థితులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా వారి సమస్యలు పరిష్కారానికి నిధులు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, చినగాని కృష్ణ యాదవ్, శ్రీనివాసులు, పెద్ద శ్రీనివాసులు, ఆంజనే యులు, వెంకటకృష్ణ పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి కుటుంబానికి ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన చామండేశ్వరి అనే మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందింది.విషయం తెలుసుకున్న నాగుల గుడ్డం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వెంకటరమణ గురుగుంట్ల గ్రామానికి వెళ్లి చామండేశ్వరి మృతదేహానికి నివాళులర్పించారు. మృతి చెందిన మహిళ కుటుంబానికి వెంకట రమణ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ చామండేశ్వరి ఆమె కుటుంబంలో పెద్దదిక్కుగా ఉంటూ కుటుంబ బాధ్యతలు చూసుకుండేదని తెలిపారు. మృతి చెందిన చామండేశ్వరి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటామని హామినిచ్చారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జరుగుతాండ లోని ఆదివారం నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటు సారా తయారీ కేంద్రం లోని ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని, 300 లీటర్ల బెల్ల పు ఊటను ధ్వంసం చేశారు. దీనికి సంబంధించి జరుగుతాండ ఆకు చెందిన ఇరువురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ దాడులలో పుట్టపర్తి బృహ విషయం అండ్ ఎక్సైజ్ ఎస్పి గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఎస్పి నరసింహులు, శ్రీరామ్, ఇన్స్పెక్టర్లు సునంద, హరికృష్ణ, నాగరాజు, ధర్మవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి ఎస్సై చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

## హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి...



కూడేరు మేజర్ న్యూస్: రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 వ తేదీ ఆర్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయవలెనని ,ఆదివారం కూడేరులో రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు,ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఆర్టికల్చర్ రాష్ట్ర రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరారు, కార్యక్రమంలో రైతు సంఘం నాయకులురమణ, మల రాయుడు, ప్రసాద్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు..

## బుక్కపట్నంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీరామ నవమిని పురస్కరించుకుని బుక్కపట్నం మండలంలోని ఇంద్ర నగర్ కాలనీ నందు ఉన్న రామాలయంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా వాల్మీకి రామాలయం ఆలయంలో వాల్మీకుల రాము లోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాములను పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి కళ్యాణం జరిపించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు, బాజా బజంత్రీలతో సీతమ్మ, రామచంద్రస్వామి వార్ల కళ్యాణం జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించి పులకించారు. కాగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తాదులు పాల్గొన్నారు. .

# కూడేరులో వైభవంగా సీతారాముల కళ్యాణం..

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శ్రీరామనవమి పండగ, సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకున్నారు. స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామ గ్రామపంచాయతీ నందు శ్రీరాముల నవమి పండుగ వేడుకలు గ్రామ పెద్దలు సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం సీతారాముల వారి వారిని గ్రామ పురవీధుల గుండా రామనామస్మరణంతో సాంస్కృత కార్యక్రమాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు ఆదర్శప్రాయుడు నవ సమాజ నిర్మాణానికి ఆది పురుషుడు రాములవారు నడియాడిన నేల పుణ్యభూమిగా భరత భూమిగా రామరాజ్యంగా వెలిసిందని సీతరాములకళ్యాణం ప్రపంచానికి వెలుగు చాటిందన్నారు అలాంటి ఆది పురుషుడు శ్రీరామచంద్రమూర్తి వేడుకలను మనం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా నేటిసమాజంలో ఆధ్యాత్మిక



చింతన పైమార్పులు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ తోపుదుర్తి వెంకట లక్ష్మమ్మ, గ్రామ పెద్దలు బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తాదులు కు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు...

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దపల్లి, కొక్కంటి క్రాస్, తనకల్లు గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం శ్రీ సీతారామచంద్ర విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో భజన చేస్తూ శ్రీ రామ నామాన్ని జపిస్తూ గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్దపల్లిలో కేంద్ర ప్రభుత్వ మినిస్టర్ ఆఫ్ హోం ఆపియర్బోర్డ్ మెంబర్ డాక్టర్ ముక్తి యార్ భాష ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పురస్కరించుకుని గ్రామంలో ఆడపడుచులకు చీరలు పసుపు,కుంకుమ పంపిణీ ఆనవాయితీగా సాగుతున్నది. ఈసారి కూడా చీరల పంపిణీ తో పాటు అన్నదాన కార్యక్రమం ము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్, రవి నాయక్, సోంపాలెం నాగభూషణం మిరాశి వేమ నారాయణ, బ్రహ్మానంద రెడ్డి, శివరాం, రమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో శ్రీరామ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరామనవమి పండుగ ఎంతో కనుల పండుగగా జరిగింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దీన్ని ఆంజనేయస్వామి ఆలయ పరిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం నిర్వహణ మండల కేంద్రంలోని బసవన్న కట్ట దగ్గర ఉన్న శ్రీరామ ఆలయం లో భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. నల్లచెరువు గ్రామానికి చెందిన సింగన్నగారి నాగరాజు ఆలయ నిర్మాణం కొరకు 10.116 విరాళం అందించారు.

## ఇంటర్ విద్యార్థిని అర్చన ఆత్మహత్య



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామం నందు అర్చన అనే ఇంటర్ విద్యార్థిని ఆదివారం తెల్లవారుజామున ఇంటిలోనే ఆత్మహత్య చేసు కున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. విద్యార్థిని అర్చన ఇటీవల అనంతపురంలోని ఇంటర్ కాలేజీలో మొదటి సంవత్సరం పరీక్షలు రాసింది. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు ఈనెల 12వ తేదీన వెలుబడతాయన్న సమాచారంతో పరీక్షల్లో ఎక్కడ ఫెయిల్ అవుతానన్న భయంతో మనస్థాపం చెంది ఇంటిలో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఆదివారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకుట్లు తెలిసింది. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తల్లిదండ్రులు లేచి చూడగా ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గమనించి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. కూడేరు పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## మాజీ సీఎం పర్యటనను అడ్డుకుంటాం

### – ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతారా లేదా తమ వైఖరి ప్రకటించిన తర్వాతే అనంతపురం జిల్లాలో పర్యటించాలని, లేకపోతే ఉమ్మడి జిల్లాలో ఎక్కడ జగన్మోహన్ రెడ్డి పర్యటించిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అడ్డుకుంటామని సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దాస్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పదే పదే చెప్తున్న, ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ బిల్లు పై నోరు పెదపకుండా , తన వైఖరి చెప్పకుండా మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జాతీ లక్ష్యాన్ని, ఆత్మ గౌరవాన్ని, మాదిగ అమరవీరుల ఆశయాలను నెరవేర్చుకునేందుకు మన నేత మందకృష్ణ స్ఫూర్తిగా తీసుకొని అరెస్టులకు... బెదిరింపులకు భయపడకుండా ఎంతవరకైనా పోరాడేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల బలము , శక్తి చూపించి మాదిగల ఆత్మ గౌరవాన్ని కాపాడటానికి , శాసన మండలి లో ఎస్సీ వర్గీకరణ బిల్లు కు మద్దతు సాధించటానికి అడ్డుకునే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రెవెన్యూ కాలనీలో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా నగరంలోని రెవెన్యూ కాలనీ రామాలయంలో ఆదివారం ఉదయము సీతారామ కళ్యాణము అద్భుతంగా నిర్వహించారు. సాయంత్రము నగర లోనీ పురవీధులలో శ్రీరామ సహితుకంగా ఊరేగింపు భాగంగా జైశ్రీరామ్ జై శ్రీరామ అంటూ నినాదాలతో పుర వీధుల గుండా ఈ ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి కృష్ణమూర్తి, సభ్యులు సోమ సుందరం , బాల రంగయ్య, , రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా పల్లె పల్లె లోనూ శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా ప్రజల నిర్వహించుకున్నారు.సీ తారాముల కళ్యా ణం నిర్వహించి నవమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ముఖ్యంగా నల్లమాడలోనే శ్రీరామ దేవాలయంలోనూ అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి స్వగ్రామమైన నల్ల సింగయ్య గారి పల్లిలో మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సీతారామ కళ్యాణాన్ని నిర్వహిం చారు. అన్ని గ్రామాల్లో ఆంజనేయ స్వామి దేవాలయాలు రామాలయాలలో కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు అన్ని దేవాలయాల్లో కలర్ కలర్ గా విద్యుత్ కాంతులతో వెదజల్లుతున్నాయి.

# నీలకంఠాపురంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన నీలకంఠపురం గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి పండగ పురస్కరించుకుని నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం, వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించడం విశేషం. అనంతరం వేడుకలలో భాగంగా రఘువీరారెడ్డి ఆలయ మాడవీధుల్లో రాముల వారి పాదుకలను తన తలపై పెట్టుకుని తిరుగుతూ రాముల వారిపై తనకున్న భక్తి భావాన్ని ఆయన చాటుకున్నారు. అనంతరం అర్చకులు స్వామివారి కి మహా మంగళ హారతి ఇవ్వగా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను, పెసలు మరియు పానకం మాజీ మంత్రి రఘువీరారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి, గ్రామస్తులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.....

# అన్ని రంగాలలో వాల్మీకులు ముందుడాలి

**- ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వాల్మీకులు ఉన్నత స్థాయికి ఎదగాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న వాల్మీకి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన వాల్మీకి విగ్రహానికి పూలమాలలు ఉంచి ప్రతేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ అన్ని రంగాలలోనూ వాల్మీకులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని, ముఖ్యంగా తమ పిల్లలను ఆడ మగ తేడా లేకుండా ఉన్నత చదువులు చదివించాలన్నారు. ఉన్నత చదువులు చేదివితే వారి కుటుంబంలో ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సామాజికవేత్త డిఎన్ మూర్తి, వైపి రమేష్, ఏపీటీఎఫ్ నాయకులు నరసింహులు, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వాల్మీక సంఘం నాయకులు, వాల్మీకి సోదరీ సోదరులు పాల్గొన్నారు.